# పల్లెలు

## చక్కెరగోడు— స్కూళ్ళ పర్యాదు— అవి - ఇవి - అన్నీ!

### ఇనమడుగు చక్కెర

గ్రామానికి ఇచ్చే కోటాలో సగం దీకట్లోనే పోతున్నది. డీలర్ను మార్పమంటే అధికార్లు అశ్రద్ధ ఎత్తుకోలేదు; మళ్లీమళ్లీ అతనికే యిస్తున్నారు. గ్రామస్థులు పెట్టుకున్న అర్జీలు కూడా బుట్టదాఖలైనట్లున్నది. అధికార్ల ఈ వైఖరిని అర్థం చేసుకోలేకుండా వున్నాం. ఏమిటీ అన్యాయం? —గ్రామస్థుడు

### ఉప్పలపాడు సేవకుడు

మా వి. ఎల్. డబ్ల్యు. గారి దర్శనమై మూడుమాసాలైంది. పశువులకు వ్యాధులు వచ్చినా, పంటలకు తెగుళ్ళు వచ్చినా మా దావు మాదిగానేవుంది. అంతమాత్రానికి వీళ్ళెందుకు?— జీతాలు తినడానికా!

### వెంకటాచలం సమితి

9 తేది శ్రీ రామిరెడ్డి దశరథరామరెడ్డి

### గజఈతగాడు!

సిహెచ్. వి. ఎస్. సత్యనారాయణ అనే కొయ్యలగూడెం వాసి, 6 తేది రాత్రి పార్సిల్ ప్యాసింజరులో ప్రయాణంచేస్తూ, ప్రమాదవశాత్తు నెల్లూరువద్ద పెన్నానదిలో పడ్డాడట. ఇంకొకరైతే అదురుకే ప్రాణాలు పోయివుండును! ఈ సత్యనారాయణ ధైర్యంగా ఈదుకుంటూ రాత్రి, రేగుంటపాడు సమీపంలో సురక్షితంగా గట్టుకు చేరాడట.

ఆయుస్సనేదివుంటే ఎట్లయినా బ్రతికి బయట పడతారు!



మంత్రి శ్రీ నలమోతు చెంచురామానాయుడుగారిచే ఆదివారంనాడు ప్రారంభోత్సవం జరుపుకున్న కావలి సహకార రైసుమిల్లు.

## రాచర్లపాడు కాల్వ పొడిగింపు— గౌరవరం రైతుమహాసభ విజ్ఞప్తి

గారి అధ్యక్షతన జరిగిన సమితి సర్వసభ్య సమావేశంలో డాక్టరు బూర్గులరామకృష్ణరావు, పి. సి. సుబ్బారెడ్డిగార్లమృతికి సంతాపాన్ని వ్యక్తంచేస్తూ తీర్మానించబడింది.

జిల్లాలోని ఏ సమితీ ఈ సానుభూతి తీర్మానాల శ్రమ పెట్టుకున్నట్టులేదు!

### గౌరవరం మహాసభ

కావలి తాలూకా రైతు మహాసభ, బోగోలుఫిర్కా రైతు సమస్యల చర్చలు 17 తేది మునిసిపాలిటీల మంత్రి శ్రీ చెంచురామానాయుడుగారి సాన్నిధ్యంలో జరిగాయి. మంత్రిగారు ప్రకటించిన గ్రైంటు రాలేకపోయినా, అనుకున్న దానికంటే ఎక్కువసేపు వుండి, అన్ని విషయాలను సాకల్యంగా విన్నారు.

రైతుమహాసభకు శ్రీ బి. సి. కొండయ్య అధ్యక్షత వహించారు. మంత్రిగారికి సమర్పించిన సన్మానపత్రంలో రాచర్లపాడు కాల్వ పొడిగింపు పథకానికి ధనం మంజూరుచేయించి, పని సత్వరం ప్రారంభింపచేయవలసిందిగా విజ్ఞప్తిచేశారు. 15 లక్షలు ఖర్చయ్యే ఈ స్కీము వల్ల బిట్రగుంట, బోగోలు, కడనూతల, గౌరవరం మొదలగు చెరువులకు పారుదల వసతికలిగి, 6 వేల ఎకరాలు అదనంగా సాగుకాగలదని వివరించబడింది. మంత్రిగారు ఏమి చెప్పగలరు? తప్పులేదు, నిరుత్సాహపడకండి, ప్రభుత్వ యిబ్బందులను కూడా అర్థంచేసుకోండి- అని చెంచురామానాయుడు గారు హితవు చెప్పారు. అయితే నాయుడుగారు ఈకాల్వ మంజూరు విషయంలో తీవ్రంగా కృషిచేసేట్టున్నది. దగదర్తివరకుపోయి కాల్వ పరిశీలన జరిపికూడావచ్చారు.

సభాధ్యక్షులు శ్రీ బి. సి. కొండయ్య గారు మాట్లాడుతూ నెల్లూరువంటి పట్టణంలోనే చక్కెర కిలో పిడురూపాయలు అమ్ముబడుతుండడం తలవంపులు కల్గిస్తున్నదన్నారు. తక్కువ ఖర్చుతో, స్వల్ప వ్యవధిలో, ఎక్కువ ప్రయోజనాన్నిచ్చే స్కీములను చేపట్టక; 150 కోట్లు ఖర్చుపెట్టినా ఇంతవరకు దమ్మిడీ ఫలితంరాని నాగార్జునసాగర్ వంటి పెద్దపెద్ద ప్రణాళికలకు పూనుకోవడమే మన దరిద్రానికి కారణమన్నారు. మంత్రులకు సన్మానపత్రాలు, ప్రశంసావద్యాలు సమర్పించినంతమాత్రాన ప్రజావసరాలు తీరవని; ప్రజలచే ఎన్నుకోబడే శాసనసభ్యుడు నిర్మొగమోటంగా ప్రజా సమస్యలపై ప్రభుత్వంతో పోట్లాడేవాడుగా వుండాలని; ప్రతి గ్రామంలో రైతుకూలీసంఘాలు ఏర్పడి పనులు చేయించుకోవాలని కొండయ్యగారు కోరారు.

శాసనసభ్యుడు శ్రీ బెజవాడ పాపిరెడ్డి గారు మాట్లాడుతూ, మెట్టతాలూకాలు కఱవు కాటకాలనుండి బయటపడాలంటే, సోమశిల ప్రాజెక్టును సాధించుకోవడమొక్కటే మార్గమన్నారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ రేబాల దశరథరామరెడ్డి గారు వుపన్యసిస్తు, ప్రభుత్వానికి ధనాభావంమాట వాస్తవమే అయినా, ఇలాంటి చిన్నచిన్న స్కీములకు తప్పక సహాయపడడం వుచితమని సలహా యిచ్చారు. జి. ప. ఉపాధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి కొండపనాయుడుకూడా సభలో మాట్లాడారు.

పి. సి. మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ మహాసభలో తీర్మానించబడింది. సమితి అధ్యక్షుడుగాని, శాసనసభ్యుడుగాని ఈ సమావేశానికి రాలేదట. గ్రూపుల ఆధారంగా రాజకీయాలు నడు

—తరువ 10 వ పేజీలో

### చచ్చి బ్రతికిన శతవృద్ధుడు!

కొండపూడి యానాది కాలనీలో శతవృద్ధు కర్నెడ్డుల గురవయ్య అనే ఎరుకల కులస్థుడు 13 తేది ఏబాధాలేకుండా కండ్లు మూశాడు. దూరతీరానవున్న బంధువుల కోసం శవాన్నివుంచిపెట్టి, 16 తేది అంత్యక్రియలకు ప్రయత్నంచేస్తున్న సమయంలో అతను కదిలి, కండ్లు తెరచి, మాట్లాడి, అందరికీ విస్మయాన్ని కల్గించాడు.

చిత్రగుప్తుడి లెక్క పొరపాటు వల్ల ఇలాంటి దావులు సంభవిస్తుంటాయని మనవాళ్ళు చమత్కారంగా అంటూంటారే; ఇలాంటి వాటివల్లే గదా!


**RAMCO సిమెంటు రేకులు**

అతి శ్రేష్ఠమైనవి

—: స్టాకిస్టు :—

యం. పెంచలయ్యశెట్టి & బ్రదర్సు

సంతపేట — నెల్లూరు


కావలి సహకార రైసుమిల్లు ప్రారంభోత్సవం

## జిల్లాలో 15 లక్షలఖర్చుతో 10 సహకార రైస్ మిల్లులు వెలయబోతున్నాయి!




రోజురోజుకు సహకారరంగం వొకస్వాహాకార రంగంగా, నానాకల్మషమై, అంకచండాలమై పోతున్నా, ప్రజలకు క్రమంగా దూరమైపోతున్నా మన ప్రభుత్వానికి నిజం తెలియకనో, లేక పూర్తిగా నిజంతెల్సికూడానో యీ సహకార రంగమంటే ప్రీతి ఎక్కువైపోతున్నది. 'సీతి పేరుతో అవినీతికి పూలమాల' అన్నట్టుగా సకలసబ్బందు పథకాలన్నీ ఏవేవో పేరులతో, ఏవేవో ప్రణాళికలపేరుతో అన్నిటిని మన ప్రభుత్వం యీ సహకారరంగానికే దోచిపెడుతున్నది

ఇప్పుడు బియ్యం వ్యాపారంకూడా యీ సహకారరంగం చేతిలో పెట్టబోతున్నది ప్రభుత్వం. ఇప్పుడు దేశంలో రైసుమిల్లుల సంఖ్య తక్కువేమీగాకపోయినా సహకార రైసుమిల్లుల స్థాపనపేరుతో లక్షలధనం ఖర్చుచేయబోతున్నది. చేస్తున్నది. అసలు రైసుమిల్లులొచ్చి, డబుల్‌పాలిష్ బియ్యం వల్ల బియ్యపుగింజల్లో బలవర్థకమైన 'బి' విటమిన్ పదార్థం మాయమైపోతున్నదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నా యీ రైసుమిల్లులను, ప్రత్యేకించి సహకార రైసుమిల్లులను ప్రభుత్వ స్థాపించిపారేస్తున్నది. అట్లాంటి సహకార రైసుమిల్లే మొన్న ఆదివారం కావలి మార్కెటింగ్ సొసైటీవారు నిర్మించిన మిల్లుకు మంత్రి చెంచురామానాయుడుగారు ప్రారంభోత్సవంజరిపారు.

ఈ కావలి సహకార మార్కెటింగు సొసైటీవారి రైసుమిల్లు ప్రారంభోత్సవ

—తరువ 11 వ పేజీలో


*BincoR* **DIESEL ENGINES**



Sturdy Built,
Simple installation,
Smiling Starting,
Smooth running,
Saves Oil,
Simple maintenance,
Scientific Balancing,

Dependable Power at your command at any place, at any time.

*For further particulars please contact:*

**Bhavani Industrial Corporation**

ANICUT ROAD — NELLORE (A.P.)

(Telephone : 459 Extention)

